కథ

నిప్పులు చెరుగుతోన్న ఎండలో నడిచి వచ్చిన భీమారావు, చేరవేసి వున్న తలుపులు తోసుకుని, వరండాలోకి వచ్చాడు. నీడ పట్టున వచ్చే సరికి కాస్తంత హాయనిపించి వాలు కుర్చీలో జేరబడ్డాడు. జేబు రుమాలు తీసి, స్వేదంతో నిండిన మొహాన్ని ఒత్తు కున్నాడు.



చల్లని గాలి తగుల్తూ వుంటే, తలెత్తి చూశాడు భీమారావు. ఫ్యానుస్పీడుగా తిరుగు తోంది. అలసటి చెందిన ప్రాణానికి యెంతో హాయనిపించినా, గుండె మాత్రం ఝల్లు మంది ... ఫ్యానుఝెప్పట్నుంచి యిలాతిరుగు తుందోనని ... "కాంతం ... కాంతం ..." కంగారుగా కేక వేశాడు భీమారావు. అతని స్వరంలో చికాకు, రవ్వంత చిరు కోపం ధ్వనిస్తున్నాయ్.

"వస్తున్నా నండీ ... లోపల్నించి అంటూనే, చర చర వచ్చింది భీమారావు అర్ధాంగి కాంతం.

"ఎంత సేపయ్యిందండీ మీరొచ్చి?" ప్రశ్నించింది కాంతం, చీర చెంగుతో చేతులు తుడుచు కుంటూ.

"ఇప్పుడే వచ్చానుగాని, యీ ఎండాలో యెవ్వరూ లేకపోయినా ఫ్యాను ఫుల్ స్పీడ్‌లో తిరుగుతూ వుండాలా యేమిటి? ఆపేసి వెళ్ళడం తెలీదూ? కరెంటు బిల్లు యెంత కడుతున్నామో నీకు తెలుసా? ఆపాటి బాధ్యత లేకపోతే యెలా కంతం? ఇంత నిర్లక్షం పనికిరాదు ..." గుక్క తిప్పకుండా వుపన్యాసం దంచాడు భీమారావు.

పాడువు అంటే ప్రాణం భీమారావుకి, అందుకే యెంతగానో బాధపడిపోతున్నాడు.

భర్త చెప్పిందాంట్లో తప్పేమీ లేక పోయినా, అందులో మాటికి మారు పాళ్ళూ సబబే వున్నా, యితని మాటలకి అంతగా స్పందించ లేదు కాంతం. అది ఆమెకి కొత్తేమీ కాదు. "ఇంత వరకూ పక్కింటా విడ వస్తేమా, యిక్కడే కూచుని మాట్లాడు కుని, యిప్పుడ వెళ్ళామండీ? ఆ తొందర్లో ఫ్యాను ఆపటం మర్చిపోయి వుంటానండీ, ఈ పాటి దానికే పెద్ద ఒరిగి పోయిందేమీ లేదులెండి" అచాలా తేలిగ్గా అంది కాంతం.

కరెంటు ఖర్చు విషయాన్ని భార్య అంత తేలిగ్గా "తీసుకోవడం భీమారావుకి బొత్తిగా నచ్చలేదు.

ఖర్చు విషయం అంత తేలిగ్గా తీసు కుంటున్నా వేమిటి కాంతం?"

కాంతం మొహంలో కాస్తంత రంగు మారింది. "అబ్బబ్బ, యెప్పుడూ 'ఖర్చు' 'ఖర్చు' అంటూ గోంబెడతా రేమిటండీ?" విసుగ్గా చిరుకోపంతో అంది.

అంతే! భీమారావు చల్లబడి పోయాడు. మళ్ళీ ఆ ప్రస్తావన తేలేదు.

"ఇంతకీ, మీరు వెళ్ళిన పని, యేమయ్యిం దండీ?" సూటిగా ప్రశ్నించింది కాంతం

భీమారావు, సన్నగా ఓ నిట్టూరం వది లాడు.

"నలభై యేళ్ళ సర్వీసు, సునాయాసంగా చేసి పదవీ విరమణ చేశాను గానీ, యిప్పుడు పని మనిషి కోసం తిరగ లేక చస్తున్నా నమకో" చిరాగ్గా అన్నాడు భీమారావు.

కాంతం, మొహం చిట్లించుకుంది. భర్త చిరాకు పడ్డం, ఆమెకి నచ్చని విషయం. అందుకే ఆమె కళ్ళల్లో సన్నని ఎర్ర జీరలు చోటుచేసుకున్నాయ్.

"అంత చిరాకైతే యెలా చెప్పండి? పని మనిషి లేకుండా, యీయింటి పనంతా నన్నే చేసుకో మంటారా? నేనేం యంత్రాన్ని కానండీ ... మనిషినే, ఉదయం లేచింది మొదలు ... అని యింకేదో కాంతం చెప్ప బోతూ వుంటే, చప్పున కలిగించుకున్నాడు. భీమారావు "ఆ ... ఆ ... అక్కడితో ఆపెయ్ కాంతం! ఇంక ప్రారంభించకు హారికథని, ఇల్లన్న తర్వాత, పనులుండవూ మరి? వుంటాయి. నేను మాత్రం యేం జేస్తాను చెప్పు. పనిమనిషి విషయంలో నా ప్రయత్న లోపం యేమీ లేదుకదా! మనం యీవూరొచ్చి యెన్నాళ్ళయ్యిందని? ఇప్పటికి అరడజను పనిమనుషులు మారారు. ఇంత వరకూ పని చేస్తున్నది యేదో విధంగా కొనసాగుతుందీ అంటే, యిప్పుడు అదీ రావడం మానేసింది .."

"అది, నా తప్పంటారా?" భర్తకేసి తీక్షణంగా చూస్తూ అంది కాంతం.

ఆ చూపే. భీమారావు పాలిట బ్రహ్మాస్త్రం అవుతుందెప్పుడూను.

"అబ్బే! నీ తప్పని, నేనన్నానా చెప్పు? నా దుర దృష్టం కాపోతే దాని కన్నుల గుడెసెకు నేను స్వయంగా వెళ్ళి పిలువడ మేమిటి?" అదోలా మొహం పెట్టి అన్నాడు భూమారావు.

"ఈ మాత్రం దానికే మీ దురదృష్టం అనుకోవాలా యేమిటండీ? మన అవసరం. మనింటి పనుల్లో యిదో భాగం మీరు స్వయంగా వెళ్ళి పిల్చినంత మాత్రాన, నామోషీ యేమీ లేదు లెండి" టప టపా అనేసింది కాంతం.

దాంతో భీమారావు చప్పబడిపోయాడు.

"వూ ... పలేలే ..." అనేశాడు.

"ఇంతకీ, అచ్చమ్మ యేమంది?'

"ఏ మంటుంది నా బొంద? ఒంట్లో బాగోలేదట ... మందులు వాడుతున్న దట ..."

కాంతం మొహం, లేత అరుణకాంతి? పులుపుకుంది.

"మందులు వాడుతుందా? ఈ మధ్య నంతా ఛంటిదానికి బాగు లేదంది ... ఇప్పుడేమో, దీనికే వచ్చిందన్న మాట? ఎప్పుడు వస్తానంది?".

"ఇప్పట్లో రానని ఖచ్చితంగా చెప్పేసింది కాంతం. ప్రస్తుతానికి, యింకెవరినయినా చూసుకోమంది."

కాంతం, షాక్ తిన్నట్టయ్యింది. ఆమె కోపం యినుమడించింది.

"ఆ! అంత మాటందీ, అంటే దాని వుద్దేశం! మనింట్లో పని చెయ్యటం మానేయాలనేనా" గయ్యిమంది.

"సరిగ్గా అది కాదనుకో అర్థం! ఎప్పుడో ఒంట్లో బావుంటే, వస్తుంది గామోసు ..." సనిగాడు భీమారావు.

కాంతం మొహం యెర్రబారింది. ఇహ, యింటి పనంతా తాను చేసుకోక తప్పదన్న దుగ్ధ, ఆమెని వుద్రిక్త పర్చింది.

"ఎంత మోసం చేసిందండీ? ఏవో యిచ్చకాలు చెప్పి, నమ్మపాగడ్తలతో ముంచెత్తి చంటిపాపకి బాగు లేదని కన్నీరు కార్చి, యాభై రూపాయలు అడ్వాన్సు తీసుకుంది. మరి, ఆ డబ్బు సంగతేమిటి?" ఆవేశంగా అంది.

"ఏ మవుతుంది? గోవిందా ... గోవిందా ... ఆ డబ్బుకి వీళ్ళ ధార వదలుకో వల్సిందే మరి ... సన్నగా నవ్వుతూ అన్నాడు భీమారావు.

భర్త నవ్వుతో యెత్తి పొడుపు, యెగతాళి ధ్వనించనియ్ కాతం కర్ణ పుటాలకి. ఆమె కళ్ళు, నిప్పు కణాలే అయినయ్. మొహం చీదరించుకుంది.

మీకు నవ్వులాటగా వుందే విటండీ? ఆ యాభై రూపాయలూ కక్కమని అడగలేక పోయారా? మనింట్లో పన్జెయ్య దానికి యిష్టం లేకపోతే, మన దగ్గర అడ్వాన్సుగా తీసుకన్న ఆ డబ్బు తిరిగి యిచ్చేయాలన్న యింగితం, దానికి వుండఖ్ఖర్లే? విసురుగా అంది.

భీమారావుకి, నవ్వాగింది కాదు. అయితే భార్య వుడుకు మోత్తనం తెలిసినవాడు గనక, బలవంతాన నవ్వుఆపుకున్నాడు." 'ఇంగితం' అంటే యేమిటో వాళ్ళకేం తెలుస్తుంది కాంతం?? దీని అర్థం అప్పు డప్పుడూ మనలాంటి వాళ్ళకే తెలీదు నిరక్షరాస్యులు ... వాళ్ళకెలా తెలుస్తుందని? అందుకనే ఆ రోజు సూచాయగా సూచించాను. అడ్వాన్సు గా ఒక్కసారి యాభై యివ్వొద్దని. కాని నా మాట నిన్నానా? వుహూ ... నీకు కావ ల్సింది సాగడ్త! సాగడ్తం సింపోసనం మీద నిన్ను కూచోబెట్టి వుబ్బించేసింది. అందుకే నా హెచ్చరికని నువ్వు త్రోసి రాజ చేశావు. ఇప్పుడేమో, ఆ డబ్బు యెందుకు అడగ లేదూ అని నన్ను నిల దీస్తున్నావు ... చాలా బావుంది కాంతం ..." అన్నాడు.

భర్త, ఆమె తప్పిదాన్ని యెత్తి చూపె సరికి, కాంతం కోపం మంచు ముక్కలా కరిగి పోయింది.

"పాగడ్తల మాట అటుంచండీ, ఎవ రయినా కష్టాల్లో వున్నారంటే, నా హృదయం ద్రవించి పోతుందండీ. నాలోని మానవత మేల్కొంటుంది. అసలు జరిగిందేమంటే అంటే, వాళ్ళ చంటిపాపకి బాగాలేదని వెంటనే డాక్టర్ తీసుకెళ్ళక పోతే ప్రమాదం వచ్చునని, కంట తడిపెట్టుకుని డబ్బు సర్దమని ప్రాధేయపడిందండీ అచ్చమ్మ. చెప్పాడ్డు నా కెంతో జాలేసింది. సాటి స్త్రీగా, సహాయం చెయ్యాలనిపించి డబ్బిచ్చానండీ ఇప్పుడిలా ప్రవర్తిస్తుందని యెవరూహిం చారు?" తగ్గు స్థాయిలో అంది కాంతం.

భీమారావు, బరువుగా ఓ నిట్టూర్పు విడిచాడు.

"పని మనుషుల విషయంలో, మనకి దేం కొత్త కాదు కాంతం. ఇంతకు ముందు మనింట్లో పని చేసిన వాళ్ళు కూడా, మనకి కొద్దో గొప్పో డబ్బు బాకీ పడి మానేసిన వాళ్ళే. ఆయా సందర్భాల్లో. మనిద్దరికీ ఘర్ష ణలు జరిగాయి కూడాను. గతంలో యిటు వంటి చేదు అనుభవాలు వుండి కూడా మనం వాళ్ళకి అడ్వాన్సు లిస్తున్నామంటే అది కేవలం మన తెలివి హీనతకి వాళ్ళ తెలివి తేటలకి విదర్శనం ..."

భర్త యిటువంటి నిర్ణయానికి రావడం, కాంతంకి నచ్చలేదు.

"ఇందులో తెలివి హీనత యేముందండీ, కనికరించి, ఆర్థికంగా ఆదుకున్నాం. ఆ పాటి మానవత్వం చూపడం తెలివి హీనత అంటారా?" అంది.

భీమారావు సన్నగా నవ్వేడు. కాంతం తన ఓటమిని అంగీకరించడానికి యెప్పుడూ ముందుకు రాదని, అతనికి తెలుసు.

"అలా అని నువ్వు చెబుతున్నావు గానీ, నిజానికి అది కాదని నాకు తెలుసు కాంతం. 'మానవత్వం' అన్నది, బాహ్యంగా నువ్వు చెబుతోన్న సాకు నిజానికి పనిమనిషి మానే స్తుందేమోనన్న భయం, నీచేత ఆ సహాయం చేయించిందని నేనంటాను. ఈ నిజాన్ని, నువ్వు బాహాటంగా ఒప్పకోక పోయినా, నీ అంతరంగానికి తెలుసు, కాదంటావా?" సూటిగా భార్య మొహంలోకి చూస్తూ అన్నాడు భీమారావు.

కాంతం, భర్త వాదాన్ని పూర్తిగా వ్యతిరే కించలేక పోయింది.

"అదీ ఒక కారణమే అనుకోండి. కాని నాలో మానవత్వం లేదంటే నేనూరు కోను ..." విసురుగా అంది.

"నీలో మానవత్వం లేదని నేనడం లేదు కాంతం. కాని ప్రస్తుత విషయంలో మాత్రం పనిమనిషి మాన్తేందే మోనన్న భయంతోనే ఆమెకి ఆర్థిక సహాయం చేశావు. ఈ నిజాన్ని నువ్వు ఒప్పకొని తీరాలి."

కాంతం, విసుగ్గా మొహం చిట్లించింది. "అబ్బ! ఏదో ఒహ కారణం లెద్దురూ. డబ్బివ్వడం జరిగింది కదా! అయితే అప్పట్లో అంతగా ప్రాధేయపడిన అచ్చమ్మ, యిప్పుడిలా ద్రోహం చెయ్యడం, 'యేమైనా సబబుగా వుందా చెప్పండి?" బేలగా అంది, కాంతం. అప్రయత్నంగా ఆమె కళ్ళు చెమ్మగిల్లాయి.

భార్య సజల నయనాన్ని చూశాక ఆమెపై సానుభూతి కలిగింది, భీమారావుకి.

"అక్కడే నువ్వలో కాలేశావు కాంతం? ఇటువంటి వ్యక్తులు, గొప్ప నిజాయితీ పనులని, నమ్మకం వారి నర నరాల్లో ప్రవహి స్తుందని సబబు పనులు చెయ్యరని సినిమా ల్లోనూ , కథల్లోనూ చెబుతూ వుంటారు. మనవాళ్ళు, కాని వీళ్ళూ అందరి లాంటి మనుషులే! మానవ స్వభావం, వీళ్ళలోనూ జీర్ణించుకుంది. అందరిలానే, వీళ్ళు అవకాశ వాదులే! నీ బలహీనతల్ని గుర్తించి, వాటిని కాష్ చేసుకుంటున్నారు" సాఫీగా, చిర్నవ్వు తో అన్నాడు భీమారావు.

భర్త మాటలు, అంతగా అర్థం కాలేదు కాంతంకి. సీరియస్‌గా మొహం పెట్టింది.

"అంటే యేమిటండీ మీ వుద్దేశం? నా బలహీనతలు యేమిటంటారు?" చిరు కోపంగా నిలదీసింది.

'ఆమెని శాంత పర్చాలని, సన్నగా నవ్వేడు భీమారావు.

"అలా ఆవేశ పడకు కాంతం. కాస్త నిదానంగా ఆలోచించు. పని మనిషి లేకపోతే ఒక్క రోజు కూడా యింటి పన్లు చేసుకో లేవన్నది. నీ మొదటి బలహీనత. పాగడ్తలకి పొంగిపోవడం, నీ రెండో బలహీనత. ఈ బలహీనతల్ని ఆధారంగా చేసుకొని, యేవో కుంటిసాకులు చెప్పినీ దగ్గర అడ్వాన్సుగా డబ్బు తీసుకుంటున్నారు. నువ్వూ కాదన లేక పోతున్నావు. పనిమనిషి మానేసినా, ఫరవాలేదన్న నిబ్బరం నీలో లేదు. ఆ నిబ్బరమే వుండి వుంటే, డబ్బు అడ్వాన్సుగా యివ్వకుండా వుంటే, యిప్పుడీ పరిస్థితి యేర్పడి వుండేది కాదు ... తాను చెప్ప దల్చుకున్న విషయాన్ని సూటిగా చెప్పేశాడు భీమారావు.

కాంతం, క్షణం మౌనం వహించింది. ఆమె మస్తిష్కం, ఆలోచనకు గురయ్యింది. భర్త చెప్పింది నిజమేనేమోననిపించిందామెకి.

"అంతే అంటారా?" కూల్‌గా అంది.

"నేననడం కాదు కాంతం! నీ ఆలోచన లకు యేం తడుతోందో, నిదానంగా నువ్వే యోచించు." అన్నాడు భీమారావు

కాంతం మొహంలో రంగు మారింది.

"అది సరేనండీ! నా బలహీనతల్ని 'నే నొప్పుకుంటున్నాను. కాని, మనం అడ్వాన్సు గా యిచ్చిన పైకం, అచ్చమ్మ దగ్గర్నించి తిరిగి రాదంటారా?" అమాయకంగా అడి గింది.

భీమారావు, మెల్లిగా నవ్వేడు. "రాదనే నా అభిప్రాయం కాంతం. ఇంతకు ముందు మనింట్లో పన్జేసి మానేసిన వాళ్ళు తిరిగి యిచ్చారు గనకనా? ఇప్పుడే అచ్చమ్మ కూడా వాళ్ళనే అనుసరిస్తుంది. డబ్బెవరికి చేదు చెప్పు?"

కాంతం, బరువుగా ఓ నిశ్వాసం వదిలింది.

'అలాగని వూరుకుంటేయెలా చెప్పండి? డబ్బు మనకి తేరగా వస్తోందా యేమిటి? మీరుమరో మారు వెళ్ళి గట్టిగా నిలదీసి అడిగితే, యివ్వక యేం జేస్తుందీ!" దీర్ఘం తీస్తూ అంది.

అదే మాటని భార్య మళ్ళీ చెప్పడం భీమారావుకి విసుగ్గా, కోపం కలిగించినయ్.

"నేను వెళ్ళను కాంతం, నాకో వ్యక్తిత్వం వుంది. ఓ స్టాటస్ వుంది. ఉద్యోగం చేసిన రోజుల్లోనైతే, ఆఫీసరింటికే వెళ్ళేవాణ్ణి కాదు. అల్లాంటిది. యిప్పుడీ పనిమనిషి యింటికి పదిసార్లు తిరగాలంటే, నా వల్లకాదు సుమా; బోడి యాభై రూపాయలు పోతే పోయాయి లే! అందులో కొంత డబ్బు, యీ నెలలో పన్జేసిన రోజులకి యివ్వాలి కూడాను. ఇహ మిగిలిన డబ్బంటావా, ఆమెకి దానం చేశా మనుకుని వూరుకుంటే పోయింది ..." విసుగ్గా అన్నాడు భీమారావు. అతని మొహం చిరాకుతో గామోసు-కందగడ్డలా అయ్యింది.

"మరి పనిమనిషి మాటేమిటి?" అంది కాంతం

భీమారావుకి నవ్వుతో పాటు, విసుగ్గా వచ్చింది.

"ఇంత జరిగినా, యింకా నువ్వు పని మనిషి కోసం ప్రాకులాడ్డం చూస్తుంటే నాకు జాలి వేస్తోంది కాంతం." అన్నాడు.

భీమారావు, అదోలా భార్యకేసి చూస్తూ "అంటే మీ వుద్దేశం. పని మనిషిని మని పెట్టుకోవద్దనా?" తీక్షణంగా చూస్తూ అంది కాంతం.

"అబ్బే! అది కాదు నా అభిప్రాయం కాంతం. ప్రస్తుతానికి యెలాగో సర్దుకో మంటున్నాను. తర్వాత యింకెవర్నో చూద్దాం."

"తర్వాత అంటే యెప్పుడండీ?"

"రేపట్నుంచే ప్రయత్నం మళ్ళీ ప్రారం భిస్తాను ... దొరికినపుడు తీసుకొస్తాను ..."

"అంతవరకూ యింటిపనంతా యెలా చేసుకోవడమండీ?" విసుగ్గా అంది కాంతం.

"తప్పదు కాంతం! పరిస్థితుల్లో రాజీ పడక తప్పదు, అయితే ఒక్క విషయం మాత్రం గుర్తుంచుకో"

"ఏమిటండీ!" మధ్యలో అడ్డొచ్చి ప్రశ్నించి

"ఈసారి యే పనిమనిషి వచ్చినా, మన్న సలు బొత్తిగా యింటి పనులేవీ చేసుకోలేవన్న నీ బలహీనతని వాళ్ళు పసిగట్టకుండా జాగ్రత్త పడు, వాళ్ళ పొగడ్తలకు పొంగిపోకు. వాళ్ళ పట్ల జాలి ఒలక బోయ్యకు. 'మానవత్వం' పేర వాళ్ళకి అడ్వాన్సు లివ్వకు. 'యిష్టం లేకపోతే, పనిమానేసెయ్, ఆపాటి పని నేను చేసుకోలేనా!' అన్న వాక్యాన్ని అప్పు డప్పుడూ వాళ్ళకి వినిపిస్తూ వుండు. అప్పుడు వాళ్ళే దారిన పడి, బుద్ధిగా పన్జేసు కుంటారు ..." అంటూ భార్యకి సలహా యిచ్చాడు భీమారావు.

కాంతంకి భర్త మాటలపై యిప్పుడు గురి కుదిరింది. ఆయన చెప్పింది సబబుగానే వున్నట్టనిపించిందామెకి. అయితే మళ్ళీ పని మనిషి యెన్నాళ్ళకి కుదురు తుందో?... అన్న ఆలోచన ఆమెకి కాస్తంత కలవర పర్చింది.

"ఇప్పుడు చెప్పారు కదా, యిక ముందు అలాగే ప్రవర్తిస్తాన్లెండి. తొందరగా కొత్త పనిమిషిని చూడండి"

భీమారావు నవ్వుకున్నాడు. ఈమెలో మార్పు వచ్చేస్తుందో ...అనుకున్నాడు మనసు లోనే.